**Eenadu, Hyderabad, Aug 12 2008**

# టాటాకన్సల్టెన్సీ క్విజ్ పోటీలు 23న

**హైదరాబాద్:** టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ 10వ వార్షికోత్సవం సందర్భంగా టి.సి.ఎస్. ఐ.టి. విజ్ పేరిట క్విజ్ కార్యక్రమాన్ని నిర్వహించనుంది. దేశవ్యాప్తంగా 12 నగరాల్లో ఈ క్విజ్ పాఠశాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్నట్లు సీఈవో రామాదొరాయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అందులో భాగంగానే హైదరాబాద్‌లో 23వ తేదీ క్విజ్ పోటీలు జరుగుతాయన్నారు. హరిహర కళాభవన్‌లో జరిగే పోటీలకు 8వ తరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు అర్హులన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 19వ తేదీలోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం నిమేష్ వర్మా, క్విజ్ కోఆర్డినేటర్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, 1 సాఫ్ట్ వేర్ యూనిట్స్ లేఅవుట్, మాధాపూర్, హైదరాబాద్-500081 చిరునామాలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 9246290091కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు.